

ఉపకరణాల ఎంపిక వేదిక మార్పు

సుభాష్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): వయోవృద్ధులు, దివ్యాంగుల ఉప కరణాల ఎంపిక వేదికను మార్చినట్లు జిల్లా సంక్షేమ అధికారి ఓ ప్రకట నలో తెలిపారు. ఈనెల 28న మానకొండూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించాల్సిన నిర్ధారణ శిబిరాన్ని తిమ్మాపూర్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణానికి మార్చినట్లు తెలిపారు. ఈ మార్పును దివ్యాంగులు, వయోవృద్ధులు గమనించాలని కోరారు. ఈనెల 29న హుజురాబాద్‌లోని ఐసీడీఎస్ కార్యాలయం, 30న కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించే శిబిరాలలో ఎలాంటి మార్పు లేదని తెలిపారు.

జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలకు స్పందన



జెండా ఊపి జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని శాత వాహన యూనివర్సిటీలోజిల్లాస్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలను ఆది వారం నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నుంచి 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బి మధుసూదన్‌రెడ్డి, సురభి వేణుగోపాల్ జెండాఊపి ఈ పోటీలను ప్రారంభించారు. అనంతరం అండర్-14, 16, 18, 21, ఎబో 21 విభాగాల్లో బాలబాలికలకు పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను నవంబరు 1, 2 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు...

అండర్-14 బాలుర విభగంలో ఆశ్రిత్ ఖండల్, బి సనాతన ప్రసాద్, సీ హెచ్ రోహిత్‌రెడ్డి, ఎ అర్జున్, కె అనోజ, టి రిషిక ఎంపికయ్యారు. బాలికల విభాగంలో కె ఆద్యా, ఎస్ భవ్య, జె నక్షత్ర, లేఖ్య రామన్, రితికాసిరిన్, బి శృతి ఎంపికయ్యారు.అండర్-16 బాలుర విభాగంలో బి అక్షయ్, ఎండీ జేద్, కె అనిరుధ్, వి నిహార్, బి సిద్ధార్థ్, పి శ్రేష్ఠ్, పి సాత్విక్, అండర్-18 బాలుర విభాగంలో వి రితికేష్, 21 అండ్ ఎబోవ్ ఎం రేహాన్, శివకృష్ణ ఎంపికయ్యారు.

లక్కు ఎవరిదో?



- నేడు 11 గంటలకు లాటరీద్వారా మద్యం షాపుల లైసెన్సీల ఎంపిక
- కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాట్లు పూర్తి
- ఎంట్రీపాస్ ఉంటేనే ఆడిటోరియంలోకి అనుమతి
- బ్యాంక్ కౌంటర్ ఏర్పాటు, సెల్‌ఫోన్లకు అనుమతిలేదు

కరీంనగర్ క్రైం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాలకు లైసెన్సీలను సోమవారం ఎం పిక చేయనున్నారు. 94 దుకాణాలకు 2,730 మంది దరఖాస్తు చేసుకున్నారు. అదృష్టం ఎవరిని వరించ నుందోనని మద్యం వ్యాపారుల్లో ఉత్కంఠ నెలకొంది. 2025 డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30 వరకు రెండేళ్లపాటు మద్యం షాపుల నిర్వహణకు సెప్టెంబరు 26న నోటిఫి కేషన్ జారీ చేశారు. సోమవారం కలెక్ట రేట్ ఆడిటోరియంలో ఉదయం 11 గం టలకు వైన్‌షాపులవారీగా వచ్చిన దర ఖాస్తులకు కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిలో ఒక దరఖాస్తును లైసెన్స్ హోల్డర్‌గా ఎంపిక చేస్తారు. దరఖాస్తుల స్వీకరణ సమయంలోనే దరఖాస్తుదారు లందరికి ఎంట్రీపాస్ లను జారీ చేశారు. ఎంట్రీ పాస్‌తోపాటు గుర్తింప ుకార్డు ఉన్నవారినే ఆడిటోరియంలోకి అను మతిస్తారు. ఆడిటోరియంలో ఏర్పాట్లను జిల్లా ఎక్సైజ్ సూపరిం టెండెంట్ పి శ్రీనివాసరావు, ఎక్సైజ్ సీఐలు ఆదివారం పరిశీలించారు. లాటరీ విధానం ద్వారా ఎంపికైన లైసెన్స్‌దారులు మొదటి వాయిదా ఎక్సైజ్ టాక్స్ (ఆరో వంతుఫీజు)ను చెల్లించేందుకు ఆడిటోరి యం లోనే ప్రత్యేకంగా బ్యాంక్ క్యాష్ కౌంటర్‌ను ఏర్పా టు చేశారు. నగదుతోపాటు డీడీ, చాలన్ల రూపంలో మొదటి విడత ఎక్సైజ్ టాక్స్ చెల్లించేందుకు సోమ, మంగళవారం వరకు గడువు విధించారు. సెల్‌ఫో న్లను లోపలికి అనుమతించరు. దరఖాస్తుదారులు ఉదయం 9 గంటల వరకు ఆడిటోరియం వద్దకు చేరుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సూచించారు. మొదట 10 దుకాణాల దరఖాస్తుదారులను ఆడిటోరియంలోకి అనుమతిస్తామని, ఆ షాపుల లాటరీ ప్రక్రియ పూర్తి అయిన తరువాత వైన్‌షాపు గెజిట్ నంబరు ప్రకారం వరుసక్రమంలో ఆయా షాపులకు లైసెన్సీల ఎంపిక ప్రక్రియను కొనసాగిసా ్తమన్నారు. ఆడిటోరియం బయటకు దరఖాస్తుదా రులు కూర్చేనేందుకు కుర్చీలు, తాగునీటి వసతులను ఏర్పాటు చేశారు. ఆడిటోరియం వద్ద పటిష్టమైన బందోబస్తుతోపాటు ఫైర్ ఇంజన్, అంబులెన్స్‌లను కూడా ఏర్పాటు చేశారు. జిల్లాలో 94 వైన్‌షాపులకు రికార్డుస్థాయిలో 2,730 మంది దరఖాస్తు చేసు కున్నారు. ఈ లెక్కన ఒక్కో వైన్‌షాపు లైసెన్స్ కోసం

(మిగతా 8వ పేజీలో)



ఆడిటోరియంలో అధికారులు, సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి శ్రీనివాసరావు

దరఖాస్తుల ద్వారా రూ. 81.9 కోట్ల ఆదాయం

జిల్లాలో 94 వైన్‌షాపులకు నోటిఫికేషన్ జారీకాగా 4,040 దరఖాస్తులు రాగా అప్పుడు 2 లక్షల ఫీజు రూపంలో 80 కోట్ల 80 లక్షల రూపాయలు దరఖాస్తుల రూపంలో ఎక్సైజ్‌శాఖకు ఆదాయం సమకూరింది. ప్రస్తుతం 2025-27 సంవత్సర కాలానికి 2,730 దరఖాస్తులు మాత్రమే రావటం గమనార్హం. ఇప్పుడు దరఖాస్తుఫీజు 3 లక్షలకు పెంచడంతో 81.9 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినప్పటికీ ఆదాయం 1.1 కోట్ల రూపాయలు పెరిగింది.

అర్బన్ బ్యాంకు ఎన్నికలకు కౌంట్‌డౌన్

- మిగిలింది ఐదు రోజులే
- సోషల్ మీడియా వేదికగా అభ్యర్థనలు
- ముమ్మరంగా ప్రచారాలు



కరీంనగర్ టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండడంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రచారా నికి ఐదు రోజులే మిగిలి ఉండడంతో అభ్యర్థు లంతా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. నవంబరు 1న జరిగే అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు శనివారం సాయంత్రం గుర్తులను కేటాయించడంతో సోషల్ మీడియాలో అభ్యర్థు లంతా వారికి కేటాయించిన గుర్తులు, సీరి యల్ నంబర్లతో ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ రహితంగా ఎన్నికలు జరుగుతున్నప్పటికీ పోటీలో ఉన్న అభ్యర్థులంతా ఓవైపు ఆయా పార్టీ నేతలు, కార్యకర్తల సహకారంతో ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. బ్యాంకులో 9,282 మంది సభ్యులు ఉన్నారు. 12 డైరెక్టర్ స్థానాలతో ఏర్పడే పాలకవర్గంలో ఒకటి ఎస్సీ, ఎస్టీ, రెండు మహిళలకు రిజర్వు చేయగా, తొమ్మిది స్థానాలను జనరల్‌కు కేటా యించారు. 12 డైరెక్టర్ స్థానాలకు 54 మంది పోటీలో ఉన్నారు. బ్యాంకు ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తమ ప్యానల్‌ను నిలుపలేదని డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ప్యానల్‌ను ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్‌కు చెందిన మాజీ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి నేతృ త్వంలో ఒక ప్యానల్, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు మద్దతుతో మరో ప్యానల్ పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్‌కు చెందిన మరో మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్‌రెడ్డి ఇండిపెండెంట్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకొని పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆది వారం ఉదయం ఈ మూడు ప్యానళ్లకు చెం దిన 36 మందితోపాటు మిగిలిన 18 మంది సభ్యులు కూడా కరీంనగర్, జగిత్యాలలో ప్రచా రాన్ని నిర్వహించారు.

ఓటర్ల వివరాల కోసం ఇబ్బందులు

అర్బన్ బ్యాంకులో సభ్యత్వం కలిగిన వారికి మాత్రమే పాలకవర్గ ఎన్నికల్లో ఓటు వేసే హ క్కు ఉంటుంది. ఎనిమిది సంవత్సరాల తర్వాత ఎన్నికలు నిర్వహిస్తుండడంతో ఓటు హక్కు కలిగిన సభ్యులు ఎక్కడెక్కడ ఉన్నారో తెలి యక డైరెక్టర్లుగా పోటీచేసే అభ్యర్థులు ఇబ్బం దులు పడుతున్నారు. కరీంనగర్ జిల్లాలో ఏడు వేల పైచిలుకు ఓట్లు ఉండగా, జగిత్యాల జిల్లా లో రెండు వేల ఓట్లు ఉన్నాయి. ఓటరు జాబి తాను బ్యాంకు అధికారులు విడుదల చేసిన ప్పటికీ అందులో ఫోన్ నంబర్లు, చిరునామాలు సరిగా లేదు. దీంతో ఓటర్లు ఎక్కడుంటున్నారో తెలియక ఇబ్బందులు పడుతున్నామని అభ్య ర్థులు వాపోతున్నారు. ప్రచారానికి ఐదు రో జుల సమయమే ఉండడతో అభ్యర్థులు ఫోన్లు, సోషల్ మీడియాపైనే ఆధారప డుతున్నారు.

కాంట్రాక్ట్ క్యారేజ్‌లపై నియంత్రణ ఏది?

- ఫిట్‌నెస్ లేకుండానే రోడ్లపైకి..
- ప్రమాదాలు జరిగినప్పుడే అధికారుల హడావుడి

7

ఉపాధి హామీ పనులకు ప్రణాళిక

8

ఆదివాసీ ఎరుకలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి

- రూ. 500 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆదివాసీ ఎరుకల సంఘం నాయకులు

సుభాష్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ ఎకుకలను గుర్తించి రాజకీయ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ ఎరుకల ప్రజలు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇతర గిరిజన తెగలతో పోల్చుకుంటే ఆదివాసీ ఎరుకలు అభివృద్ధిలో ఎంతో వెనకబడిపోయారని వాపోయారు. అసెంబ్లీలో, పార్లమెంట్‌లో తమ సమస్యలపై మాట్లాడేవారు లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆదివాసీ ఎరుకల అభివృద్ధి కోసం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి, 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పందుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న ఎరుల కుటుంబాలకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంపవర్‌మెంట్ స్కీమును అమలు చేయాలన్నారు. బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా ప్రతి కుటుంబానికి రూ. 10లక్షల ఏకలవ్య బంధు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాబు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమారస్వామి, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కుతాడి కుమారస్వామి, కుతాడి తిరుపతి, కట్ట రాజు, కోశాధికారి మనుపాటి మల్లేశం, సహాయకార్యదర్శి కుతాడి కుమార్, మానుపాటి మల్లయ్య, మొగిలి శ్రీనివాస్, కెమసారం రమేశ్, పరశురాం, కుతాడి ఎల్లయ్య, కనుకయ్య, మేరగుత్త నాగరాజు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో ప్యానల్‌ను ప్రకటించలేదు

- మంత్రుల అండదండ ఉందంటూ కొందరు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దు
- బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వ పక్షాన సహకరిస్తాం
- ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ



మీడియాతో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్ అర్బన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున ప్యానల్‌ను ప్రకటించలేదని, తమకే మంత్రుల అండ దండ ఉందంటూ కొందరు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని మానకొండూరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాకు చెందిన మంత్రి పొ న్నం ప్రభాకర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ఉన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతోపాటు ఇతర ముఖ్య నేతలతో జరిపిన చర్చల అనంతరం తీసుకున్న నిర్ణయం మేరకు కరీంనగర్ అర్బన్ బ్యాంకు ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎలాంటి ప్యానల్‌ను ప్రకటించలేదని స్పష్టం చేశారు. ఇటీవల కొన్ని దినపత్రికల్లో ఆ ప్యానల్ సభ్యులకే మంత్రుల అండ దండ ఉందని, అర్బన్ బ్యాంకులో చైర్మన్ సీటును కైవసం చేసుకోబోయేది వారే అని వస్తున్న ప్రకటనలను నమ్మవద్దన్నారు. ఇది పూర్తిగా అసత్య ప్రచారమని జిల్లా కాంగ్రెస్ పక్షాన తెలియజేస్తు న్నామన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికల బరిలో నిలిచిన వారి లో ఎక్కువమంది కాంగ్రెస్ పార్టీ వారే ఉన్నందున కచ్చి తంగా కాంగ్రెస్ పార్టీకి చెం దిన సభ్యులు మాత్రమే పాలక వర్గాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు ధీమా వ్యక్తం చేశారు. అర్బన్ బ్యాంకు చరిత్రలో ఎక్కువ కాలం పాలకవర్గాన్ని నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. అర్బన్ బ్యాంకు వినియోగదారులు, ఖాతాదారుల సల హాలు, సూచనలు, అభిప్రాయాలు తీసుకోవడంతోపాటు త్వరలో కొలువు దీరనున్న అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి, బ్యాంకు అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తోడ్పాటు అందిస్తుంద న్నారు. కార్పొరేట్ స్థాయిలో బ్యాంకును ఆధునీకరించడం, సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు



భగత్‌నగర్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): కరీంనగర్-1 డిపో నుంచి అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడపిస్తు న్నట్లు కరీంనగర్-1 డిపో మేనేజర్ విజయ మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా తీర్థయాత్రల టూర్‌లో భాగంగా నవంబరులో కరీంనగర్-1 డిపో నకు సూపర్ లగ్జరీ బస్సు నవంబర్ 3 తేదీ సోమవారం కరీంనగర్ బస్టాండ్ నుంచి సాయంత్రం 4 గంటలకు బయలు దేరు తుందన్నారు. 4న కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం తర్వాత అదే రోజు రాతిర అరుణాచలం చేరుకుంటుంది. కార్తిక పౌర్ణమి గిరి ప్రదక్షిణ, దర్శనం అనంతరం అరుణాచలం నుంచి 5వ తేదీ బుధవారం మధ్యాహ్నం బయలుదేరి జోగులాంబ దర్శనం తర్వాత 6వ తేదీ కరీంనగర్ చేరు కుంటుందన్నారు. ఈ బస్సులో పెద్దలకు 4,700, పిల్లలకు 3,540 ఛార్జీ ఉంటుంద న్నారు. వివరాలకు 9959225920, 8074690 491, 7382849352 నంబర్లలో సంప్రదిం చాలని సూచించారు.

నేడు ప్రజావాణి రద్దు

సుభాష్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలాసత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా వాణి నిర్వహించే ఆడిటోరియంలో మద్యం దుకా ణాల టెండర్‌కు సంబంధించిన డ్రా కార్యక్రమం ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నామన్నారు. ప్రజలు గమనించాలని కోరారు.

హుజూరాబాద్‌లో అర్ధరాత్రి భారీ వర్షం



హుజూరాబాద్ పట్టణంలో కురుస్తున్న వర్షం

హుజూరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలో శనివారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. అరగంట పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడిప్పుడే వరికోతలు ప్రారంభం కాగా, కొంత మంది రైతులు వరిధాన్యాన్ని ఆరబోశారు. వర్షంతో ఆరబోసిన వరిధాన్యం కొంత మేరా తడిసిపోయింది. ఈ వర్షంతో వరి కోతలు పూర్తిగా నిలిచిపోయాయి. రెండు మూడ్రోజులు ఎండలు కాస్తేనే వరి కోతలు మళ్లీ మొదలవుతాయి.

ఉపాధ్యాయుల తనిఖీ కమిటీల ఏర్పాటు సరికాదు

కరీంనగర్ టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులతో పాఠశాలల తనిఖీల కమిటీలు ఏర్పాటు చేయడం సరికాదని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంకె రామచంద్రారెడ్డి అన్నారు. నగరంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ టీచర్ల కొరతతో ఇప్పటికే బోధనకు ఆటంకం కలుగుతుందని అన్నారు. పర్యవేక్షణ కమిటీలతో ఉపాధ్యాయులను బయటకు పంపిస్తే బోధనకు మరింత ఆటంకం కలుగు తుందని, ఈ నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయా లని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య మాట్లాడుతూ మండల విద్యాధికారుల పోస్టులు, ఉప విద్యాధికారుల పోస్టులు భర్తీ చేసి అర్హులైన వారికి జేఎల్‌గా పదోన్నతులు కల్పించాలన్నారు. ఉపాధ్యాయు లకు రావలసిన వివిధ రకాల జీపీఎఫ్, పెండింగ్ బిల్లులన్ని తక్షణమే చెల్లించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్, కొలుగూరి కిషన్‌రావు, అంజనేయరావు, నాగుల శ్రీనివాస్, రాగుల చంద్రశేఖర్, ఎన్ బాలయ్య పాల్గొన్నారు.

గోదావరి నదిలో ప్రేమికుల గల్లంతు

● యువకుడిని కాపాడిన జాలర్లు.. యువతి మృతి

ఖైటెంక్లయిన్‌కాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పుణ్యస్నానాని కని గోదావరినదికి వెళ్లిన ప్రేమజంట ప్రమాదవశాత్తు నదిలో గల్లంత య్యారు. ఈప్రమాదంలో యువకుడిని జాలర్లు కాపాడగా యువతి మృతిచెందింది. గోదావరిఖనికి చెందిన దానవేన రవితేజ, పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు గ్రామానికిచెందిన ఓ యువతి(17) కొన్నా ళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్ళిచేసుకోవాలని ఇద్దరు నిర్ణయించు కున్నారు. రవితేజ బంధువు ఇటీవల మృతిచెందగా, పెళ్లికి ముందు నదీస్నానం ఆచరించాలనే కుటుంబ సంప్రదాయం మేరకు ఆదివారం రవితేజ కుటుంబం గోదావరినది వద్ద ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద స్నానానికివెళ్లారు. ఇద్దరూ నదిలోకివెళ్లగా ప్రవాహంలో కొట్టుకు పోయారు. అక్కడేఉన్న జాలర్లు ఇద్దరిని కాపాడే ప్రయత్నం చేశారు. రవితేజను మొదట ఒడ్డుకుచేర్చిన జాలర్లు, తర్వాత యువతిని కాపా డి ఒడ్డుకుచేర్చే సమయానికే ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఇన్ స్టాగ్రాంలో పరిచయం అయిన రవితేజ, యువతి వేర్వేరు కులాలకు చెందినవారు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయిం చుకున్న తర్వాత యువతి నెలరోజులక్రితం గోదావరిఖనికి వచ్చి రవితేజకుటుంబంతో ఉంటు న్నది. యువతికి అక్టోబరునెలతో మైనారిటీ పూర్తయి మేజర్ అవుతుం ది. నవంబరు1న వారిద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇంతలోనే ఆమె ప్రాణాలు కోల్పోయింది.

వివాహిత ఆత్మహత్య

రాయికల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికిచెందిన డొడిమెల్ల మనోజ(27) అనే వివాహిత శనివారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మనోజ ఇంట్లో ఉండగా తన భర్తమార్కెట్ నుంచి వచ్చేసరికి కూర వండకపోవడంతో వీరిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. మాటామాటా పెరిగి అలిగిన మనోజ బెడ్‌రూమ్‌లోకి వెళ్లి తలుపులు వేసుకుంది. ఎంత కొట్టినా తలుపులు తీయకపోవడంతో గ్రామస్థుల సహాయంతో తలుపులు పగులగొట్టి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించింది. మృతురాలి తల్లి ముద్దం వెంకటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు. మనోజకు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

వ్యాన్ ఢీకొని ద్విచక్రవాహనదారుడి మృతి

మల్లాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో వ్యాన్‌ఢీకొని ఎర్రచిన్న బావయ్య(55) అనే వ్యక్తి ఆదివారం మృతిచెందాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలప్రకారం.. మండలంలోని సాతారం గ్రామానికిచెందిన ఎర్ర చిన్న బావయ్యకు భార్య ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. ఎర్ర చిన్నబావయ్యా గల్ఫ్‌వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చిన్న కూతురు వివాహం చేయడానికి ఇటీవల గల్ఫ్ నుంచి స్వగ్రామానికి వచ్చాడు. కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్ గ్రామంలోఉన్న తనపెద్ద కూతురిని కలిసి ద్విచక్ర వాహనంపై సాతారం గ్రామానికి బయలు దేరాడు. ఈ క్రమంలో ముత్యంపేట నుంచి యూసుఫ్‌నగర్ గ్రామానికి వస్తున్న వ్యాన్ ఢీకొట్టింది. దీంతో ఎర్రచిన్న బావయ్య తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.

శతాధిక వృద్ధురాలు మృతి


రాజమ్మ(ఫైల్)

మానకొండూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్‌కు చెందిన పోగుల రాజమ్మ(102) అనే శతాధిక వృద్ధురాలు ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. రాజమ్మకు ముగ్గురు, కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 16మంది మనుమలు, మనుమరాలతోపాటు మునిమనుమలు, మనుమరాలు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జమ్మికుంట రూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం మానేరు పరివాహక ప్రాంతం తనుగుల గ్రామం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీస్‌లు ఆదివారం పట్టు కున్నారు. ట్రాక్టర్లు నడుపుతున్న డ్రైవర్లు పుల్లసురేష్, నేదురి ప్రశాంత్, దండెబోయిన రాజు, రాజ్‌కుమార్, వెంకటయ్యను అదుపులోకి తీసుకు న్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ఎస్ రామకృష్ణగౌడ్ తెలిపారు.

మానేరు తీరాన ఆధ్యాత్మిక క్షేత్రం

● మైలారం మల్లికార్జునస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న భక్తులు
● కొనసాగుతున్న గిరి ప్రదక్షిణ, జ్యోతిర్లింగాల ఏర్పాటు పనులు


గుట్టపైన ఆలయంలో కొలువుదీరిన మల్లికార్జునస్వామి

గన్నేరువరం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మానేరు తీరంలోని మైలారం మల్లికార్జునస్వామి ఆలయాన్ని భక్తులు అభివృద్ధి చేస్తున్నారు. గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామ శివారులో ఈ ఆలయం ఉంది. ఆలయ పరిసరాలు గుట్టలు, మానేరుడ్యాం ఆహ్లాదభరితంగా ఉంది. గ్రామశివారు లోని 50ఎకరాల విస్తీర్ణంగల గుట్టపై వెలసిన మల్లికార్జునస్వామి ఆల యానికి ప్రతి ఆది, బుధవారాల్లో రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి బోనాలు సమర్పించి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటారు. ఆలయం చుట్టూ కిలోమీటర్ పరిధిలో గిరి ప్రదక్షిణ ఏర్పాటుకు రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ గిరి ప్రదక్షిణ మార్గంలోనే గుట్ట చుట్టూ ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయాలతో పాటు మరో ఐదు ఆలయాలను నిర్మిస్తున్నారు. ఆలయం గర్భగుడితోపాటు ఆలయం చుట్టూ షష్టి ఏడు వారాలు, ఉగాది ముందు రోజుల్లో పచ్చి పసుపు రాలడం స్వామివారి మహిమకు నిదర్శనం.

భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

● కార్తీక సామూహిక దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు


భీమన్న ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వేములవాడ కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): వేములవాడ భీమన్నఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి రాజన్న ఆలయానికి తరలివచ్చిన భక్తులు భీమన్న ఆలయంలో కోడెమొక్కులు చెల్లించు కున్నారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా దీపా లను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

యూటర్న్‌లు యమ డేంజర్

● ప్రమాదాలకు దారితీస్తున్న చౌరస్తాలు, మూలమలుపులు
● సూచికలు పాటించని వాహనచోదకులు
● ప్రాణాలు తీస్తున్న అతివేగం, మద్యం




ప్రమాదకరంగా ఉన్న రగుడు చౌరస్తా

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రహదారులపై యూటర్న్‌లు యమ డేంజర్‌గా మారాయి. సిరిసిల్ల శివారులోని యూటర్న్‌ల వద్ద ఇటీవల ఇద్దరు మృతిచెందారు. అంతకుముందు రెండవ బైపాస్ రహదారిలో యూటర్న్ తీసుకుంటుండగా ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. రహదారులపై ఏర్పరిన ప్రమాదసూచికలను వాహనచోదకులు పాటించడంలేదు. దీంతో ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రధా నంగా మద్యం సేవించి వాహనాలు నడుపడమే కాకుండా అతివేగం ప్రాణాలు తీస్తున్నాయి.

● **ప్రమాద రహిత చర్యలు**

సిరిసిల్ల పట్టణంలోని రోడ్లపై ఇటీవల ప్రమా దాలు పెరగడంతో పోలీసులు ప్రమాద రహిత చర్యలు చేపట్టారు. పట్టణంలో వాహనాల రద్దీ పెరుగడంతో పలుచోట్ల హోంగార్డులను ఏర్పరిచారు. రోడుపై ప్రమాదాలు చోటుచేసుకోకుండా జా గ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ప్రమాదాల నివా రణపై పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టారు. డివైడర్ వద్ద ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటిస్తు న్నారు. రహదారుల మధ్యలో ఉన్న డివైడర్‌ల వద్ద సూచిక బోర్డులు ఏర్పరిచారు. ప్రమదాలపై పోలీసులు చెక్ పెట్టారు. ప్రమాదాల నివారణకై హెచ్చరిక బోర్డులు బిగించారు. పట్టణంలో ఏ వాహనమైనా 20కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా వెళ్ల వద్దని సూచించే బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రధానంగా సిరిసిల్ల పట్టణ శివారులోని కొత్త చెరువు, కార్గిల్ లేక్, పద్మనాయక కల్యాణ మండ పం, రగుడు చౌరస్తా తదితర ప్రాంతాల్లో సూచిక బోర్డులు అమర్చారు. జిల్లాలోని ప్రధాన రహదా రులపై సూచిక బోర్డులు, అద్దాలు, సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. దీంతో రహదారి మధ్యలో ఉండే డివైడర్ల వద్దప్రమాదాల హెచ్చరికను సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు.

● **ప్రమాదాలకు నెలవులు**

జిల్లాలో పలుచోట్ల యూటర్న్‌లు ప్రమాదాలకు నెలవుగా మారాయి. ఇటీవల వాహనాలు ఢీకొని ప్రమాదాలు ఎక్కువగా సంభవించాయి. వేముల వాడ నుంచి సిరిసిల్ల రహదారిలోని రగుడు చౌర స్తా, చంద్రంపేట చౌరస్తా, తంగళ్లపల్లి వైపు వెళ్లే మానేరు వంతెన చౌరస్తా, సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్‌లేక్, అంబేద్కర్‌చౌరస్తా, మున్సిపల్ కార్యాల యం, నేతన్న విగ్రహం, వెంకంపేట రోడ్డు, సిరిసిల్ల మీసేవ, బివైనగర్ రోడ్డు, కామారెడ్డి రోడ్డు, కొత్తచెరువు, పద్మనాయక కల్యాణమండపం, ఆర్టీవో కార్యాలయం వద్ద మలుపులు, చౌరస్తాలు ప్రమా దాలకు దారులయ్యాయి. ప్రధానంగా రహదారి మధ్యలో వాహనాలు వెళ్లేందుకు వీలుగా డివైడర్ లను వదిలివేయడంతో వాహనదారులు యూట ర్న్‌లు తీసుకొని ఎదురుగా రావడంతో ప్రమాదా లకు కారణమవుతున్నాయి.

రోడ్డు భద్రతా చర్యలు పాటించాలి..

- మహేష్ బి. గీతే, ఎస్పీ, రాజన్న సిరిసిల్ల జిల్లా

ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతను పాటించాలి. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు. ప్రధానంగా మద్యం సేవిస్త వాహనాలు నడిపితే చర్యలు తప్పవు. అతివేగంగా వెళ్లవద్దు. పట్టణంలో ట్రాక్టర్లు, బస్సులు, లారీలు, ఇతర ఏ భారీ వాహనాలైనా 20 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా వెళ్లకుండా చూసుకోవాలి. ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు తోడ్పడాలి.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

తిమ్మాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందిరానగర్ గ్రామం వద్ద రాజీవ్ రహదారిపై ఆదివారం రోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్నెంపల్లి గ్రామానికి చెందిన బినపల్లి నరసయ్య నుస్తులాపూర్ నుంచి తన ద్విచక్రవాహనంపై మన్నెంపల్లికి ఇంటికి వెళ్లే క్రమంలో ఇందిరానగర్‌వద్ద రోడ్డు దాటుతుండగా కరీంనగర్‌వైపు నుంచి హైదారాబాద్ వైపునకు అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్తున్న లారీ నరసయ్య వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో నరసయ్యకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ఎండీ పోలీసులు ప్రమాదానికి కారణమైన లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

మల్యాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలం తాటిపల్లిలో ఆదివారం ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విద్యుత్‌స్తంభాలను తరలిస్తుండగా మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు బోల్తాపడింది. గ్రామస్థులు ట్రాక్టర్‌ను అక్కడి నుంచి తరలించారు.


బోల్తాపడిన ట్రాక్టర్

నిరాధార ఆరోపణలతో ఎమ్మెల్యే నాపై కేసులు పెట్టించారు

● మాజీఎమ్మెల్యే రసమయి బాలకిషన్


సమావేశంలో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిరాధారమైన ఆరోపణలతో తనపై కేసులు పెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని మాజీఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తనను దూషించారని దానిపై ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తు ఆదివారం మండలంలోని ఎల్ఎండీ కాలనీ పోలీస్‌స్టేషన్‌కు రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావుతో కలిసి చేరుకున్నారు. ఎమ్మెల్యేపై కేసునమోదు చేయాలని రసమయి బాలకిషన్ సీఐ సదన్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గతంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాజీఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తనను దుర్భాషలాడినట్లు ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేసి రసమయి బాలకిషన్‌కు నోటీసులు పంపారు. దీంతో మాజీఎమ్మెల్యే రసమయి ఆదివారం అడ్వకేట్‌తో కలిసి స్టేషన్ బెయిల్ కోసం వచ్చారు. వారితో భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లి తిరిగి బయటకు వచ్చిన అనంతరం రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. గత సెప్టెంబరులో జర్నలిస్టుల సాక్షిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నన్ను దుర్భాషలాడారని ఆరోపించారు. తన ఇంటిపై దాడి చేసి ఇంట్లో ఉన్న మనుషులపై దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. తనను దుర్భాషలాడిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రాతికేయుల సాక్షిగా తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫాబ్రికేటెడ్ వీడియోఅండ్‌ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా రసమయి బాలకిషన్ వాయిస్‌తో ఓకవీడియో విడుదలచేశారని ఆరోపించారు. దానిపైన ఎమ్మెల్యే పోలీసులకు ఫిర్యాదుచేస్తే దానికోసం మమ్మల్ని పిలిచారని అన్నారు. అదేవిధంగా రసమ యిని ఎమ్మెల్యే కవ్వంపల్లి బూతులు తిట్టడం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంపై కూడా విచారణ జరపాలని మేము కూడా ఫిర్యాదు చేశామని విచారణ చేస్తామని పోలీ సులు అన్నారని తెలిపారు. వారివెంట బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకనందం, రావుల రమేష్, నాయిని వెంకట్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, సిద్దం వేణు ఉన్నారు.

ఇద్దరి ఫిర్యాదులపై విచారణ చేస్తున్నాం

- తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేశారని, ఇద్దరి ఫిర్యాదులపై విచారణ చేస్తు న్నాంఅని తిమ్మాపూర్ సీఐ సదన్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్‌గౌడ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇద్దరు కూడా వాయిస్ తమది కాదని ఆరోపిస్తున్నారని అన్నారు. అయినా వాటిపై టెక్నికల్ ఇన్‌వెస్టిగేషన్ కొనసాగుతుందని అన్నారు.. పోలీసులు చేసే విచారణకు ఇద్దరు సహకరించాలని సీఐ సదన్ కుమార్ కోరారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్ రావు



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్ రావు

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్‌రావు ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా పాలన సాగిస్తున్నదని ఆయన విమర్శించారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని ఏచూరి సీతారాంనగర్‌లో జగిత్యాల జిల్లా సీఐటీయూ నాలుగో మహాసభలకు హాజరైన ఆయన మాట్లాడుతూ కార్మికుల చట్టాలను బలహీనం చేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. కొత్త లేబర్ పాలసీని తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో కనీస వేతన చట్టాన్ని సవరించి పెరిగిన ధరలకు అనుగుణంగా 26 వేల వేతనాలు ఇవ్వాలని ఎన్నిసార్లు విన్నవించినా సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్‌లను అమలు చేయమని తేల్చి చెప్పిన దమ్మున్న ప్రభుత్వం కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వమని కొనియాడారు. అంతకు ముందు సీఐటీయూ మహా సభలను జిల్లా కో-కన్వీనర్ ఇందురు సులోచన జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా నాయకులు గుగ్గిల్ల స్వప్న, వెంకటా చారి, జగిండి ఎల్లయ్య, కుంచం శంకర్, సునీల్, శ్యాం,బోర్ర శేఖర్, మహ్మద్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ కోతులు..


రంగపేట-అన్నారం మధ్య ఉన్న చెరువు కట్టపై కోతుల సంచారం

మానకొండూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రజలు కోతుల బెడదతో వణికిపోతున్నారు. ఇళ్లలోకి గుంపులు, గుంపులుగా వస్తూ ప్రజలను భయాందోళనలను గురి చేస్తున్నాయి. మండలంలోని మానకొండూర్, ఈదుల గట్టిపల్లి, రాఘవాపూర్, అన్నారం, లింగాపూర్, జగ్గయ్యపల్లి, శ్రీనివాస్‌నగర్, ముంజంపల్లి, గట్టుదుద్దెనపల్లి, లింగాపూర్, రంగపేట, దేవంపల్లి గ్రామాల్లో కోతులు ఎక్కువగా ఉన్నాయి. ఉదయాన్నే ఇంట్లోకి వచ్చి అన్నం గంజులను ఎత్తుకెళుతున్నాయి. అడ్డుపడితే దాడికి దిగుతున్నాయి. ఇళ్లల్లోని చెట్ల కాయలు తెంపి పడేస్తున్నాయి. గ్రామ సమీపాల్లో రైతులు సాగు చేస్తున్న వేరుశనగ, మొక్కజొన్న పంటలతో పాటు వరిపంటలను నాశనం చేస్తున్నాయి. అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి కాపాడాలని ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వర్షంతో నేలకొరిగిన వరి

పెగడపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి కోత దశకొచ్చిన వరి పంటలు నేలవాలి రైతులకు నష్టం సంభవించింది. ఆరుగాలం శ్రమించి పండించిన అన్నదాతకు శనివారంరాత్రి కురిసిన అకాలవర్షం ఈదురుగాలులకు రాజారాంపల్లి, ఎల్లాపూర్, కీచులాటపల్లి, ఏడుమోటలపల్లి, పెగడపల్లి గ్రామాలలో వందలాది ఎకరాలలో వరి పంటలు దెబ్బతిన్నాయి.


పెగడపల్లి మండలంలో నేలకొరిగిన వరి పైరు

జంక్‌ఫుడ్‌తో ప్రమాదం..

● చిన్న పిల్లలకు అలవాటు చేయొద్దంటున్న వైద్యులు

సుభాష్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జంక్‌ఫుడ్ పిల్లలఆరోగ్యంపై తీవ్రప్రబావం చూపుతుంది. ఆకర్షణీయంగా కనిపించే రకరకాల చిప్స్, చాక్లెట్స్, ఇతర తినుబండారాలు కొనివ్వాలని పిల్లలు మారాం చేస్తుంటారు. సరదాగా కొనిచ్చే వస్తువులతో పిల్లలఆరోగ్యం దెబ్బతింటుంది. పిల్లల ఆరోగ్యంపై కేంద్రఆరోగ్య సంస్థలు ప్రతిఐదు సంవత్సరాలకు ఒకసారి సర్వేలు నిర్వహిస్తారు. ఆ సర్వేలో ఎన్నో ఆందోళకర విషయాలు వెలుగుచూశాయి. జంక్ ఫుడ్‌కు అలవాటు పడిన పిల్లలు వారి వయసుకు తగ్గ బరువు ఉండరు. ప్రతి 100మందిలో 15 మంది పిల్లలు టైప్-2డయాబెటిక్ బారిన పడినట్లు తెలిసింది. జంక్‌ఫుడ్‌లో పిల్లలను ఆకర్షించేందుకు అధిక చక్కెర, కొవ్వులు, ఉప్పు వాడతారు. ఇది పిల్లల్లో ఊబకాయానికి దారితీస్తుంది. జంక్ ఫుడ్‌లో పిల్లలకు అవసరమైన పోషకాలు ఉండవు. పిల్లల్లో ఎదుగుదలకు అవసరమైన విటమిన్లు, ఖనిజాలు లోపిస్తాయి. జంక్ ఫుడ్ తినడం వల్ల దంత సమస్యలు వస్తాయి.



● చిన్న పిల్లలకు జంక్‌ఫుడ్ ఇవ్వొద్దు..

- డాక్టర్ సతీష్‌కుమార్, ప్రభుత్వ చిన్నపిల్లల వైద్యులు

పిల్లలకు జంక్‌ఫుడ్ అలవాటు చేయొద్దు. జంక్‌ఫుడ్ ఎటువంటి పోష కాలు ఉండవు. అనారోగ్య కారకాలైన కొవ్వు, చక్కెర పదార్థాలు అధికంగా ఉంటాయి. జంక్‌ఫుడ్ తినే పిల్లలు ఉండాల్సిన ఎత్తు లేకపోవడం, ఊబకాయంతో బాధపడతారు. జీర్ణకోశ వ్యాధులు వచ్చేఅవకాశాలు ఉంటాయి. సాధ్యమైనంతవరకు తాజాపండ్లు, కూరగాయలు, పప్పులు, పాలు, గుడ్లు ఇవ్వాలి. జంక్‌ఫుడ్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిది.



● **సమతుల ఆహారం ఇవ్వాలి**

పిల్లలకు సమతుల ఆహారం ఇవ్వాలి. పిల్లలకు ప్రతి రోజు ఇచ్చే ఆహారంలో ధాన్యాలు, పప్పు గింజలు, పాలు, పెరుగు, ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, కొవ్వు పదార్థాలు, నూనెలు, విత్తనాలు ఉండేలా చూసుకోవాలని ఐసీఎంఆర్ (భారత వైద్య పరిశోధన మండలి), ఎన్ఐఎన్(జాతీయ పోషకాహార సంస్థ) సూచించాయి. ప్రతిరోజు గుడ్డు భోజనంలో తప్పనిసరిగా ఉండాలి.

తైక్వాండో జాతీయ పోటీలకు రెఫరీగా ప్రవీణ్‌కుమార్



ప్రవీణ్‌కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి జూనియర్ తైక్వాండో పోటీలకు జిల్లాకు చెందిన కోచ్ బుర్ర ప్రవీణ్ కుమార్ రెఫరీగా ఎంపికయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ఈనెల 31నుంచి నవంబరు రెండో తేదీ వరకు జరగనున్న 42వజూనియర్ జాతీయస్థాయి పోటీలకు ప్రవీణ్‌కుమార్ టెక్నికల్ అఫీషియల్‌గా వ్యవహరించనున్నారు. అవకాశం కల్పించిన తెలంగాణ తైక్వాండో సంఘం ప్రధానకార్యదర్శి ఎ ప్రవీణ్‌కుమార్‌కు ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుర్ర ప్రవీణ్‌కుమార్‌ను జిల్లాయువజనక్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి అభినందించారు.

కాకతీయ కాలువకు 4 వేల క్యూసెక్కుల నీటి విడుదల



కాకతీయ కాలువలో పారుతున్న నీరు

జగిత్యాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు ఆదివారం 4 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎస్సారెస్పీ నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గాను ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇందులో ఎస్కేప్ గేట్ల ద్వారా 4వేల క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 650 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 200 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల అవుతోంది.

ఎంకేయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రవికుమార్

సుభాష్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మాలకులాల యునైటెడ్ ఫోరం (ఎంకేయూఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, జిల్లా ఇన్‌చార్జిగా కరీంనగర్‌కు కేంద్రానికి చెందిన రౌతు రవికుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మస్తాదయానంద ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారందరికీ రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

కాంట్రాక్ట్ క్యారేజ్‌లపై నియంత్రణ ఏదీ?

- ఫిట్‌నెస్ లేకుండానే రోడ్లపైకి..
- ప్రమాదాలు జరిగినప్పుడే అధికారుల హడావుడి



తిమ్మాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులు (ప్రైవేట్) అంటే ఒక నిర్దిష్ట ప్రయాణం లేదా సమయం కోసం ఒక వ్యక్తి లేదా సంస్థకు అద్దెకు ఇచ్చేవి. ఈ బస్సులను సాధారణంగా వివాహాలు, విహారయాత్రలు, కార్పొరేట్ ఈవెంట్‌లు, ప్రైవేట్ అవసరాల కోసం బుక్ చేసుకుంటారు. దీన్ని కొందరు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యజమానులు ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. నిత్యం సుదూర ప్రాంతాలకు బస్సులను నడుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ బస్సులపై నియంత్రణ లేకపోవడంతో కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడుపుతూ ప్రభుత్వానికి పన్నులు చెల్లించడం లేదు. ప్రతి యేటా కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులకు చేయించాల్సిన ఫిట్నెస్ పరీక్షలు చేయించడం లేదు. సరైనా పత్రాలు లేకుండ, కాలం చెల్లిన బస్సులను రోడ్లపై తిప్పుతున్నారు.

● పలు ప్రాంతాలకు ప్రైవేటు బస్సులు

జిల్లా కేంద్రం నుంచి హైదారాబాద్, నాగ్‌పూర్, బెంగళూరు, బొంబాయి, షిర్డీ, పూణ్, ఛత్తీస్‌గడ్, ఇతర ప్రాంతాలకు కొన్ని ట్రావెల్స్ బస్సులు ప్రయాణికులను చేరవేస్తున్నాయి. కొందరు కాంట్రాక్టు క్యారియర్ అనుమతి తీసుకుని స్టేజ్ క్యారియర్‌గా బస్సులను నడుపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పార్సళ్లు, లగేజీలు చేరవేస్తున్నారు. పరిమితికి మించి లగేజీని తీసుకువెళ్లడం ద్వారా ఏవైనా ప్రమాదాలు జరిగినపుడు ప్రమాద తీవ్రత పెరుగుతోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ప్రైవేట్ బస్సు నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్ట్ క్యారేజ్ (సీసీ) బస్సుల వివరాలు

జిల్లా	సీసీ బస్సులు	ఫిట్‌నెస్ చేయించినవి	ఫిట్‌నెస్ లేనివి
రాజన్న సిరిసిల్ల	52	45	07
జగిత్యాల	134	77	57
పెద్దపలి	88	66	22
కరీంనగర్	182	102	80
మొత్తం	456	290	166

బస్సుల యజమానులు నిబంధనలు పాటించాలి

– శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్టీవో, కరీంనగర్



ఆలిండియా పర్మిట్‌తో నడిచే కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులు దాదాపుగా కరీంనగర్‌లో లేవు. స్లీపర్ కోచ్‌లకు రాష్ట్రంలో అనుమతి లేదు. అనుమతి ఉన్న రాష్ట్రాల్లో తక్కువ ట్యాక్స్‌తో పర్మిట్ తీసుకొని అక్కడి నుంచే నడిపిస్తున్నారు. కరీంనగర్ నుంచి బెంగుళూర్, బొంబాయి, ఛత్తీస్‌గడ్ లాంటి ప్రాంతాలకు ప్రైవేట్ బస్సులు నడుస్తున్నాయి. అన్నింటిపై తనిఖీలు నిర్వహిస్తాం. పత్రాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై చర్యలు తీసుకుంటాం. బస్సుల యజమానులు నిబంధనలు పాటించాలి.

స్లీపర్ బస్సులు భద్రమేనా..?

జగిత్యాల టౌన్: జగిత్యాల నుంచి ముంబై, భీవండి లాంటి ప్రాంతాలకు ప్రతి రోజు వందల మంది వెళుతుంటారు. వీరందరూ ప్రైవేట్ బస్సుల వైపే మొగ్గు చూపుతున్నారు.



జగిత్యాల నుంచి ప్రతిరోజు ఐదు స్లీపర్ కోచ్‌లు ముంబైకి నడుస్తుంటాయి. కర్నూలు బస్సు ప్రమాద ఘటనతో జగిత్యాల ప్రాంత ప్రజలు ఆందోళకు గురయ్యారు.

● నిబంధనలకు విరుద్ధంగా..

ముంబైకి స్లీపర్ కోచ్‌లు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు విమర్శలున్నాయి. వీటికి కాంట్రాక్ట్ క్యారేజీలుగా అనుమతి తీసుకుని స్టేజ్ క్యారేజీలుగా నడుపుతున్నారు. బస్సుల్లో మంటలను ఆర్పేందుకు అగ్నిమాక పరికరాలు, ప్రతి కిటికీ వద్ద అద్దాన్ని పగులగొట్టేందుకు హ్యామర్‌ను (సుత్తి) ఉంచాలి. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో అలారం మోగితే నిద్రలో ఉన్న ప్రయాణికులు ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేస్తారు. ఇలాంటివన్నీ బస్సులో ఉన్నాయా లేదా అని రవాణా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే తనిఖీలు చేపట్టి మిగితా రోజుల్లో పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు

– ఎం శ్రీనివాస్, ఆర్టీవో, జగిత్యాల

జగిత్యాల నుంచి ముంబై పలు స్లీపర్ కోచ్ బస్సులు నడుస్తున్నాయి. జిల్లాలో అన్ని వాహనాలను తనిఖీ చేస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకుంటాం.

సేంద్రియ వ్యవసాయం చేస్తున్న.. రైతుకు అరుదైన గౌరవం



రైతు సుధాకర్‌ను సన్మానిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సుల్తానాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రెండు దశాబ్దాలుగా సేంద్రియ వ్యవసాయంతో పంటలు పండిస్తున్న ఓ రైతుకు అరుదైన గౌరవం దక్కింది. మండలంలోని పెరుకపల్లి గ్రామానికి చెందిన నలువల సుధాకర్ సేంద్రియ వ్యవసాయం చేస్తూ వరి, వివిధ రకాల కూరగాయలు, పప్పుదినుసులు, మిరప, పసుపు సాగు చేస్తున్నాడు. గ్రామంలో ఎద్దు గానుగ ద్వారా వేరుశనగ నూనెను ఉత్పత్తి చేస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. గ్రామ రైతులతోకలిసి పెద్దపల్లి రైతు ఉత్పత్తి సంస్థ ఏర్పాటు చేసి రైతులకు పలురకాల సేవలు అందిస్తున్నారు. రైతు నలవాల సుధాకర్ చేస్తున్న సేంద్రియ వ్యవసాయ సేవల గురించి జిల్లా వ్యవసాయ అధికారులు రాష్ట్ర, కేంద్రప్రభుత్వానికి నివేదికలు అందించారు. సుధాకర్ సేవలను గుర్తించిన రైతు నేస్తం స్వర్ణ భారత్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉత్తమ రైతుగా ఎంపిక చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సుల్తానాబాద్ మండలానికి చెందిన రైతు సుధాకర్‌కు ఈ అరుదైన గౌరవం దక్కడం వల్ల మండల వ్యవసాయ అధికారులు, రైతులు అభినందనలు తెలిపారు.

కంబైండ్ డిస్ట్రిక్ట్ జట్టుపై దక్కన్ వండర్స్ గెలుపు



హెచ్‌సీఏ క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్న జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ ఆదివారం నిర్వహించిన ఏ డివిజన్‌వన్డే లీగ్ కం నాటౌట్ క్రికెట్ పోటీల్లో దక్కన్ వండర్స్ జట్టు కంబైండ్ డిస్ట్రిక్ట్ జట్టుపై ఒక వికెట్ తేడాతో గెలుపొందింది. జిల్లా కేంద్రానికి సమీపంలోని అల్గునూరులో నూతనంగా నిర్మించిన వెలిచాల జగపతిరావు మెమోరియల్ క్రికెట్ మైదానంలో నిర్వహించిన ఈ మ్యాచ్‌లో మొదటబ్యాటింగ్ చేసిన కంబైన్డ్ డిస్ట్రిక్ట్ జట్టు 43ఓవర్లలో 196పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వండర్స్ జట్టు 42.3ఓవర్లలో 9వికెట్లు నష్టపోయి 200పరుగులు చేసి ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో కంబైండ్ డిస్ట్రిక్ట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడాకారుడు ధర్మపురి సాత్విక్ 9ఓవర్లు వేసి 27పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ పోటీలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులతోపాటు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు వి ఆగంరావు, ఎన్ మురళీధర్‌రావు, కె మహేందర్ గౌడ్, పి మనోహర్‌రావు, శ్రవణ్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానం ఆదివారం భక్తులతో కోలాహలంగా మారింది. వారంతపు సెలవుదినంతో పాటు కార్తిక మాసం కావడంతో వేకువజాము నుంచే కొండపైకి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి వారికి మొక్కులు చెల్లించుకొని బేతాళుడు, రాముల వారి వద్ద కూడా పూజలు చేశారు.



కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులు

కోటిలింగాలలో నేడు గోదావరి హారతి

వెల్గటూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా కోటిలింగాల కోటేశ్వరస్వామి ఆలయ సమీపంలో సోమవారం గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయచైర్మన్ పూదరి రమేష్, కార్యనిర్వహణాధికారి కాంతారెడ్డి తెలిపారు. కార్తీక మాసం ప్రతీ సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం సాయంత్రం 5.30గంటలకు హారతి కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గోదావరిహారతి కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఒక ప్రకటనలో కోరారు.

మున్సిపల్ అకౌంట్స్ ఆఫీసర్లకు పదోన్నతులు కల్పించాలి

కరీంనగర్ టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 13 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న అకౌంట్స్ ఆఫీసర్లకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ మున్సిపల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.శివలింగం కోరారు. ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 ఏళ్లుగా పనిచేస్తున్న అకౌంట్స్ ఆఫీసర్లకు పదోన్నతులు కల్పించలేదని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 29అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీలకు ఏవో పోస్టులను మంజూరు చేయాలని, ఆ పోస్టుల్లో వివిధ మున్సిపాలిటీల్లో పని చేస్తున్న అకౌంట్స్ ఆఫీసర్లకు అవకాశాలు కల్పించాలని కోరారు. జీవో218 ప్రకారం వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆదాయవనరులను ఆధారంగా చేసుకొని ఏవో, జేఏవో పోస్టులను నూతనంగా మంజూరు చేయాలన్నారు. జీవో 317 ప్రకారం మార్చిన జేఏవో పోస్టులను జోనల్ లెవల్ నుంచి మల్టీజోన్ పోస్టులుగానూ, ఏవో పోస్టులను రాష్ట్ర పోస్టులుగానూ మార్చాలన్నారు. సీనియర్ అకౌంటెంట్, జేఏవో, ఏవోలను నూరుశాతం పదోన్నతుల ద్వారానే నియమించాలన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పాతజిల్లాల్లో గల వివిధ మున్సిపాలిటీల నుంచి జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఆమేరకు తీర్మానించినట్లు ప్రకటించారు. అనంతరం రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న అధికారుల సమస్యలు, హక్కులపై చర్చించి పలు తీర్మాణాలు చేశారు. సమావేశంలో రాష్ట్రంలోని 159మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న 180 మంది అకౌంట్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు, సీనియర్ అకౌంటెంట్లు, జూనియర్ అకౌంటెంట్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శివలింగం

25శాతం బీసీ విద్యార్థులకు ఇంటర్ అడ్మిషన్లు ఉచితంగా ఇవ్వాలి

గణేశ్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ స్థాయి జూనియర్ కళాశాలలో ప్రభుత్వం నిర్ణయించిన ట్యూషన్ ఫీజులకే బీసీ విద్యార్థులకు పేదవారికి 25శాతం అడ్మిషన్ ఇవ్వాలని బీసీసంఘాల పక్షాన కోరుతున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. 2026-27 విద్యాసంవత్సరం సంబంధించిన అడ్మిషన్లప్రక్రియ ప్రారంభమైనవి కనుక ఈ తరుణంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న బీసీ విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన ట్యూషన్ ఫీజులకే అడ్మిషన్లు ఇవ్వాలని బీసీసంఘాల పక్షాన కోరుతున్నామన్నారు. కార్పొరేటర్ స్థాయి జూనియర్ కళాశాలలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కన్నా ఎక్కువ ఫీజులు తీసుకుంటున్నాయన్నారు. ఇటీవల కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ టెస్ట్ పేరిట విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ ఇస్తామని ప్రకటించారని తెలిపారు. అదేవిధంగా పేద బీసీవిద్యార్థులకు 25శాతం సీట్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ట్యూషన్ ఫీజులకు మాత్రమే అడ్మిషన్ ఇవ్వాలని బీసీ సంఘాల పక్షాన కోరారు.

తెలంగాణ మైనార్టీ గెజిటెడ్ అధికారుల సంఘం

కరీంనగర్ టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మైనార్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడికరీంనగర్ జిల్లా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ రియాజ్ అలీ అధ్యక్షతన తెలంగాణ మైనార్టీస్ గెజిటెడ్ అధికారులసంఘం సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిగా ముహమ్మద్‌సిరాజ్ (డీఈఈ), ముహమద్ అబ్దుల్‌అజీజ్ (ఎఈఈ), జనరల్ సెక్రెటరీగా, సహ అధ్యక్షుడిగా ఎండీ వాజిద్ అలీ (డీఈఈ)తో సహా 27మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అంతకుముందు రాష్ట్రఅధ్యక్షుడు మాట్లాడుతూ మైనార్టీ అధికారులు విధులను సక్రమంగా నిర్వహించినప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొంతమంది ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు మైనార్టీ అధికారులను వేధిస్తే సహించేది లేదన్నారు.

నేటి నుంచి ఉపాధి గ్రామ సభలు

కొడిమ్యాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో ఈనెల27 నుంచి ఉపాధిహామీ గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో స్వరూప, ఏపీవో సతీష్ తెలిపారు. 27నమండలంలోని అప్పారావుపేట, గౌరాపూర్, 28నచింతల్లపల్లి, కొడిమ్యాల, నర్సింహులపల్లి, 29న డబ్బుతిమ్మయ్యపల్లి, కొండాపూర్, నల్లగొండ, 30న హిమ్మతురావుపేట, రామ కిష్టాపూర్, నమిలికొండ, 31న నాచుపల్లి చెప్యాల గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నవంబరు1న పూడూర్, శ్రీరాములపల్లి, 3నశనివారంపేట, దమ్మయ్యపేట, తిర్మాలాపూర్, తురుకకాశీనగర్, 4న రాంసాగర్, గంగారాంతండా, కోనాపూర్, సూరంపేట, తిప్పయ్యపల్లి గ్రామాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభలకు ప్రజలు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.



ధర్మపురి వద్ద గోదావరి హారతి

ఘనంగా గోదావరి హారతి

ధర్మపురి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో ఆదివారం గోదావరి హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకుని స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి వేదపండితులు, అర్చకులు గోదావరినది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు బొజ్జరమేష్‌శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు గోదావరినది వద్ద విశేషపూజలు జరిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, పంటలు సమృద్ధిగా పండాలని నదీమాతను వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలిచైర్మన్ జక్కు రవీందర్, ఆలయఉపప్రధాన అర్చకులు నేరెళ్లశ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ ద్యావళ్లకిరణ్ పాల్గొన్నారు.



గోదావరి నదిలో దీపాలు వదిలిపెడుతున్న భక్తులు

శ్రీనివాసులు సమాజ సేవలో ముందుండాలి

భగత్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీనివాసులు సమాజసేవలో ముందుండాలని చిలుకూరి బాలాజీ సుందరేశ్వర స్వామి ఆలయ ప్రధానార్చకుడు, ధర్మ సంస్థాపన అధ్యక్షుడు రామదాసి ఆత్మరాం సురేష్ అన్నారు. ఆదివారం కొత్తపల్లి మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో శ్రీనివాస మిత్రుల ద్వితీయ వార్షికోత్సం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి కలియుగదైవం శ్రీనివాసుని పేరుతో శ్రీనివాస మిత్రులందరూ ఒకచోట చేరి సమాజ సేవ చేయడం అభినందనీయమన్నారు. శ్రీనివాసలందరూ దైవ కార్యాలతో పాటు సామాజికసేవలో భాగస్వాములు కావాలన్నారు.

● వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు

రెండు వేల మంది శ్రీనివాస్ పేరు ఉన్న వారందరూ ఒకే వేదికపై చేరడంతో వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు తెలంగాణ డైరెక్టర్ మడుపు రాంప్రకాశ్ చేతుల మీదుగా తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్‌రెడ్డికి సర్టిఫికెట్ అందజేశారు. శ్రీనివాస మిత్రుల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వాస్పత్రి సహకారంతో తలసేమియా బాధిత పిల్లల కోసం 250 మంది శ్రీనివాసులు మెగా రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసులు



రక్తదానం చేస్తున్న చిలుకూరి బాలాజీ ఆలయ పూజారి సురేష్ ఆత్మారాం మహారాజ్, శ్రీనివాసులు

ఘాట్‌రోడ్డు వెంట చెట్ల తొలగింపు

● విద్యుత్‌లైన్ కోసం చెట్ల నరికివేత

మల్యాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఘాట్‌రోడ్డు వెంట నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్‌లైన్ కోసం చెట్లను తొలగిస్తున్నారు. దిగువ కొండగట్టు నుంచి కొండపై వరకు ఘాట్‌రోడ్డు పక్కన విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేసి లైన్ పనులు చేపట్టగా చెట్లను తొలగించడం పట్ల భక్తులు, స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



ఘాట్‌రోడ్డు వెంట కొట్టేసిన చెట్లు

ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ క్రైం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కిసాన్‌నగర్ ప్రాంతానికి చెందిన నారాయణ అనే ఇంటి యజమాని దళిత సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతీసే విధంగా తన ఇంటి ఎదుట టు-లెట్ బోర్డు ఏర్పాటు చేశారని, అతడిపై చట్టపరమైన చర్యల తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ గోష్కి శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గాలిపెల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ఎడెల్లి గణేష్, జాకెనపల్లి చింటూ డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లోని కిసాన్‌నగర్‌లో ఒక ఇంటి యజమాని నారాయణ తన షట్టర్‌కు 'ఓన్లీ హిందువులకే, నో ఎస్సీ, ఎస్టీ' అని టు-లెట్ బోర్డు పెట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి కుల పిచ్చి యాజమానిపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఉపాధిహామీ పనులకు ప్రణాళిక

- ముగిసిన గ్రామ సభలు - 9 కేటగిరీల్లో 266 రకాల పనుల గుర్తింపు - కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అనుసంధానం

కరీంనగర్ రూరల్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలు ఈనెల 22న ప్రారంభమగా శనివారం ముగిసాయి. ఏటా అక్టోబరు 2 నుంచి గ్రామ సభలు నిర్వహించాల్సి ఉండగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ హడావుడితో నిలిపి వేశారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి పనులను గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహించారు. ఒక్కో గ్రామ పంచాయతీలో ప్రాధాన్యం కలిగిన పనులను గుర్తించి లేబర్ బడ్జెట్‌ను తయారు చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలు ఉండగా జాబ్ కార్డులు 6,649, కూలీలు 10,504 మంది ఉన్నారు. ఇందులో పని చేసే కూలీలు 4,425 మంది ఉన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలో ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిచాలని షెడ్యూల్ రూపొందించారు. టెక్నికల్ అసిస్టెంట్ రమాదేవి, ఆశాల ఆధ్వర్యంలో రెండు బృందాలతో ఈనెల 22న బహదూర్‌ఖాన్ పేట, చామనపల్లి, ఇరుకుల్ల, జూబ్లీనగర్, 23న చేగుర్తి, చెర్లబూత్కూర్, మందుల పల్లి, మొగ్దుంపూర్, 24న దుబ్బపల్లి, ఎలబోతారం, నగునూర్, నల్లగుంట పల్లిలో శనివారం ఫకీర్ పేట, తహెర్ కోడాపూర్‌లో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కూలీల సంఖ్యకు తగ్గట్టుగా పనులను గుర్తించి గ్రామ సబల్లో చర్చించి ఆమోదించారు. తొమ్మిది కేటగిరీల్లో మొత్తం 266 రకాల పనులు గుర్తించారు. ఈ యాసంగి సీజన్‌లో వ్యవసాయ పనులు ముగిసిన అనంతరం కూలీలు ఖాళీగా ఉండకుండా ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అధికారులు ప్రణాళిక రూపొందించారు. ప్రధానంగా గ్రామాల్లో చెరువులు, కుంటల్లో పూడిక తీతతోపాటు, ఎస్సారెస్పీ కాలువల్లో పిచ్చి మొక్కలు, షీల్డు తొలగించడం, నీటి కుంటలు, కందకాలు, మట్టిరోడ్ల నిర్మాణం, నర్సరీలు, పండ్లతోటల పెంపకం వంటి పనులకు ప్రాధాన్యం ఇచ్చారు. ప్రస్తుతం గ్రామాల వారీగా గుర్తించిన పనులకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిన అనంతరం కూలీలతో వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి పనులను చేపట్టనున్నారు. ప్రస్తుత ఏడాది కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కూలీల సేవలను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇందిరమ్మ లబ్ధిదారులతో పాటు ఉపాది హామీ కూలీలు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

లక్కు ఎవరిదో..

(5వ పేజీ తరువాయి)

సరాసరిగా 29 మంది వరకు పోటీపడ్డారు. నూతనంగా వైన్‌షాపుల లైసెన్స్‌లు పొందనున్న మద్యం వ్యాపారులు 2025 డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30వ తేదీ వరకు రెండేళ్లపాటు షాపులను నిర్వహించుకోవచ్చు.

● అత్యధికంగా గెజిట్ నంబరు 37 షాపునకు దరఖాస్తులు

జిల్లాలోని గంగాధరలోని గెజిట్ నెంబరు 37 షాపు లైసెన్స్ కోసం అత్యధికంగా 47 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ షాపు లైసెన్స్ ఫీజు (ఎక్సైజ్ టాక్స్) ఏడాదికి 55 లక్షల రూపాయలుకాగా రెండు సంవత్సరాలకు కలిపి 1.1 కోట్ల రూపాయలు ఉంటుంది. ఈ వైన్ షాపునకు వచ్చిన దరఖాస్తుల రూపంలోనే 1.41 కోట్ల రూపాయల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. ఇలా జిల్లాలోని పలు వైన్ షాపులకు వచ్చిన దరఖాస్తుల రూపంలో ఆదాయం ఆయా వైన్‌షాపుల లైసెన్స్‌ఫీజుకంటే అధికంగా, సమానంగా ఉండడం విశేషం.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

చొప్పదండి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భూపాల పట్నం, వెదురుగట్ట, రాగంపేట, రేవెల్లి, కుర్మపల్లె గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆదివారం ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలన్నారు.

నీతివంతమైన పాలనకు పట్టం కట్టండి

కరీంనగర్ అర్బన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): నీతివంతమైన పాలనకు పట్టం కట్టాలని, అర్బన్ బ్యాంకును అభివృద్ధి బాటలో నడిపిస్తామని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు కోరారు. ఆదివారం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పదవులకు పోటీ చేస్తున్న ప్యానల్ అభ్యర్థులు అంబేద్కర్ స్టేడియం, ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ ప్యానల్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

● కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరం స్వయంగా ప్యానల్ ఏర్పాటు చేసుకున్నామని, పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ మద్దతు ఇస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు, అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థి మూల వెంకట రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తాను అర్బన్ బ్యాంకు చైర్మన్ రేస్‌లో ఉన్నట్లు వస్తున్న వార్తలను నమ్మవద్దని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు

జమ్మికుంట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని గౌతమి పాఠశాలకు చెందిన 1996-97వ బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు. 28సంవత్సరాల తర్వాత అంతా ఒకే వేదికపై కలుసుకున్న వారు చిన్ననాటి స్మృతులను నెమర వేసుకున్నారు. విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

మన్‌కీ బాత్ వీక్షించిన బీజేపీ నాయకులు



హుజూరాబాద్‌లో వీక్షిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

హుజూరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్ర జ్యోతి):పట్టణంలో ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ స్వదేశీవస్తువులను కొనుగోలు చేయాలన్నారు. నాయకులు రాజు, రావుల వేణు, గంగిశెట్టి ప్రభాకర్, రాజు, వెంకటేష్, పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకోం



వీణవంకలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వీణవంక, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకునేదిలేదని మండలకాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాహెబ్‌హుస్సేన్ అన్నారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌బాబుపై మాట్లాడే స్థాయి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి లేదని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాహెబ్‌హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి, చదువు జైపాల్‌రెడ్డి, ఈదునూరి పైడికుమార్, జగదీశ్వర్, కర్ర తిరుపతిరెడ్డి తదితరులున్నారు.

● న్యూస్‌బాక్స్

దరఖాస్తుల ఆహ్వానం

వీణవంక, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో అతిథి అధ్యాపక ఉద్యోగానికి ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న పీజీటీ ఎకానమిక్స్ దరఖాస్తులు ఈనెల29లోగా చేసుకోవాలని పీజీ బీ ఎడ్ తప్పనిసరి అని అన్నారు. డెమో క్లాస్ అనంతరం వివరాలు వెల్లడి స్తామని తెలిపారు.

సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

హుజూరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ఈనెల 28 నుంచి 30వరకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం నిర్వహిస్తున్నట్లు సీడీపీవో సుగుణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలిమ్కో నుంచి వచ్చిన టెక్నీషియన్ల బృందం ఆధ్వర్యంలో శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉపకరణాలు నమోదు చేసి తర్వలోనే అందజేస్తారని తెలిపారు. అవసరమైన దివ్యాంగులు ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికెట్, యూడీఐడీ కార్డు, రేషన్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణపత్రం జిరాక్స్‌లు, వయో వృద్ధు లైతే ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలని పేర్కొన్నారు.

కార్తీక మాసం వనభోజనాలు

వీణవంక, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మామిడాలపల్లిలోని వేంకటేశ్వర ఆలయంలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా ఉసిరిచెట్టు వద్ద మహిళలు పూజలు నిర్వహించారు. ఉసిరిచెట్టు కింద మహిళలు భక్తులు భోజనాలు చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ దాచేపల్లి సత్యనారాయణ, ఆలయ అర్చకుడు స్వామి, సంతోషాచార్యులు పాల్గొన్నారు.

ముత్తారం ట్రాన్స్‌కో ఏఈగా రాజేందర్

ముత్తారం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ముత్తారం ట్రాన్స్‌కో ఏఈగా దుర్శెట్టి రాజేందర్ ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు మంథని ఏడీ కనకయ్య రాజేందర్‌కు బాధ్యతలు అప్పగించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన రాజేందర్‌ను విద్యుత్ ఉద్యోగులు సన్మానించారు. ఇన్‌చార్జి ఏఈ సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుపై ఆరోపణలు చేస్తే ఊరుకోం



మీడియాతో మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మీడియాతో మాట్లాడారు. పుట్ట మధూకర్ అవినీతి చరిత్ర, నేర చరిత్ర ప్రజలందరికీ తెలుసన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మచ్చలేని నాయకుడని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఆయనపై ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పుట్ట మధూకర్ ఒక్కసారి ఎమ్మెల్యే ఐతేనే వందల కోట్లు సంపాదించి అవినీతిలో కూరుకుపోయాడన్నారు. మంత్రి శ్రీధర్‌బాబుపై అవినీతి చరిత్ర, నేర చరిత్ర కలిగిన వ్యక్తి విమర్శలా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తున్న మంత్రి శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేస్తే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు. శ్రీధర్ బాబుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక లేనిదాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు.

వొడితెల ప్రణవ్ వ్యాఖ్యలు సరికావు

హుజూరాబాద్‌రూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గురుకుల పాఠశాలలో మృతిచెందిన విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ధర్నా చేస్తే దీనిపై కాంగ్రెస్ నాయకుడు వొడితెల ప్రణవ్ తప్పుగా వక్రీకరించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని సింగిల్‌విండో చైర్మన్ శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంగాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మ రించిందని, విద్యార్థులు ఇబ్బందుల్లోనే విద్యనభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యారంగాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

42శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి

హుజూరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణం కేసీ క్యాంపులోని గాంధీ విగ్రహానికి ఆదివారం బీసీ నాయకులు బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి న్యాయస్థానంలో బీసీలకు అనుకూలమైన తీర్పు వచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు. ప్రభుత్వంతోపాటు విపక్షాలు బీసీల పట్ల మద్దతు తెలియజేయాలన్నారు. నాయకులు భాస్కర్, సత్యనారాయణ, సాగర్, రేవంత్, మధుసూదన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సుభాష్‌నగర్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): లయన్స్ డయాగ్నస్టిక్ అండ్ సీటీ సెంటర్, లయన్స్ సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం శాతవాహన యూనివర్సిటీ సమీపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వాకర్లు, స్థానికులకు బీపీ,షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఏటా నవంబరును ప్రపంచ మధుమేహ అవగాహన నెలగా నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. తక్కువ ధరలో సీటీస్కాన్ సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వినియో గించుకోవాలని సూచించారు. కరీంనగర్ టౌన్- శాతవాహన, బాలాజీనగర్, శ్రీనిధి, శాతవాహన, రాజరాజేశ్వరి, స్మార్ట్‌సిటీ లయ న్స్‌క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భావం పెంపొందించడమే లక్ష్యం



శిక్షణను ప్రారంభిస్తున్న రవీందర్‌రావు, సాకేత్‌రావు, లవణ్‌కుమార్

భగత్‌నగర్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించడమే ఏబీవీపీ లక్ష్యమని ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర సంఘటన కార్యదర్శి తోట లవణ్ కుమార్ అన్నారు. ఆదివారం రేకుర్తిలోని కిమ్స్ గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌లో ఏబీవీపీ సైద్ధాంతిక శిక్షణ తరగతులను విద్యాసంస్థల చైర్మన్ పెరియాల రవీందర్‌రావు, వైస్ చైర్మన్ సాకేత్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు ఏబీవీపీ కృషి చేస్తున్నట్లు చెప్పారు. దేశ వ్యతిరేక విద్యార్థి సంఘాల ఆగడాలను అణచివేసే దిశగా కృషి చేయనున్నట్లు చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఏబీవీపీ పని చేస్తుందన్నారు. జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యులు గంట కిరణ్మయి, జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, నగర కార్యదర్శి యోగేష్ పాల్గొన్నారు.

రైస్‌మిల్లుల నుంచి మురుగు నీరు

● వాహనదారుల ఇబ్బందులు
● పట్టించుకోని అధికారులు



సదాశివపల్లి వద్ద రోడ్డు పక్కన ప్రవహిస్తున్న మురికి నీరు

మానకొండూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మానకొండూర్, సదాశివపల్లిలోని రైస్‌మిల్లుల నుంచి వస్తున్న మురుగు నీరు, పొగ గొట్టాల నుంచి వస్తున్న సన్నని ఊకతో ఆ ప్రాంతంలో రోడ్డుపై ప్రయాణించే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి వెంట సుమారు కిలోమీటరు వరకు సుమారు 50కి పైగా రైస్‌మిల్లులు ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు ఇంత దూరం ముక్కు మూసుకొని శ్వాసను బిగపట్టి ప్రయాణిస్తున్నారు. మిల్లుల పొగ గొట్టాల ద్వారా వచ్చే సన్నని కనిపించని ఊక వాహనదారుల కళ్లల్లో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. రైసుమిల్లుల నుంచి వచ్చే మురికి నీరు పక్కన ప్రవహిస్తున్న చెరువు మత్తడినీటిలో కలుస్తోంది. దీంతో పంట దిగుబడి తగ్గిపోతోందని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. నిబంధనల ప్రకారం మురికినీరు మిల్లు బయటికి వెళ్లకుండా ఆవరణలోనే సంపు ఏర్పాటు చేసుకోవాలి. యజమానులు బయటికి పంపించడంతో అనర్థాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యవేక్షించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కరీంనగర్ సాహిత్యం చాలా గొప్పది



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్ సాహిత్యం చాలా గొప్పదని ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వాగేశ్వరి కళాశాలలో సృజన ట్రస్టు ప్రారంభోత్సవం, సుజనాదేవి రచించిన ఐదు పుస్తకాల ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకం ద్వారా సామాజిక మార్పు సాధ్యమని భావించి రచయిత్రి రచనలు చేస్తున్నారని అన్నారు. ఆయన ఐ లవ్ ఇండియా పుస్తకాన్ని ఆవిష్కరించగా డాక్టర్ కలువకుంట రామకృష్ణ అద్దంలో నేను పుస్తకాన్ని, ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు మిసెస్ ఫలానా పుస్తకాన్ని, రాంభాస్కర్‌రాజు వ్యాసావళి పుస్తకాన్ని, చంద్రశేఖర్ ఆజాద్ పరిచయ పరిమళం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ మడత భాస్కర్, డాక్టర్ బీవీఎన్ స్వామి, తోట నిర్మలారాణి, కూకట్ల తిరుపతి, స్తంభంకాడి గంగాధర్‌లు పుస్తకాల పరిచయం చేశారు. డాక్టర్ తత్వాది ప్రమోద్‌కుమార్, నంది శ్రీనివాస్ మాట్లాడారు. కెఎస్ అనంతాచార్య సమన్వయం మధ్య సాగిన ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు సుజనా సంపత్, కవులు, రచయితలు, రచయిత్రులు పాల్గొన్నారు,

యోగా అసోసియేషన్ జిల్లా కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా యోగా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో యోగా సంఘం సర్వసభ్య సమావేశం అనంతరం ఎన్నికలు నిర్వహించారు. అసోసియేషన్ చైర్మన్‌గా రవీందర్‌సింగ్, అధ్యక్షుడిగా నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుంటి రామకృష్ణ, కోశాధికారిగా పోనుగంటి స్వరూపచారి, సంయుక్త కార్యదర్శిగా అనుమాండ్ల ఆనంద్ కిషోర్, చిలుముల ప్రశాంత్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కరీం, పరిశీలకులుగా జిల్లా క్రీడాశాఖ నుంచి స్విమ్మింగ్ కోచ్ శ్రీకాంత్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ నుంచి ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, రాష్ట్ర యోగా అసోసియేషన్ నుంచి అశోక్ వ్యవహరించారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

భగత్‌నగర్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ రాజరాజేశ్వరి క్లబ్ ఆధ్వర్యంలో దేశరాజ్‌పల్లిలోని చిల్డ్రన్స్ కేర్ ఇన్స్టిట్యూట్‌లో అనాథ బాల బాలికలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కొత్తపల్లి పట్టణానికి చెందిన గుండేటి ఆగమ్మ జ్ఞాపకార్థం లయన్స్‌క్లబ్ సభ్యుడు గుండేటి రామచంద్రం, సుధాకర్ పండ్లు, బిస్కెట్‌లు, అల్పాహారానికి సంబంధించిన సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి, కార్యదర్శి బండ కిషన్‌రెడ్డి, బండ గోపాల్‌రెడ్డి, దూస కుమారస్వామి, సంది మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, కేర్ టేకర్ పాల్గొన్నారు.



నీట మునిగిన సైదాపూర్ మండలం ఆరెపల్లి ఆట స్థలం

అనువుగాని చోట ఆట స్థలాలు

● ఆరెపల్లిలో నీటితో నిండిన వైనం ● పలువురి ఆగ్రహం

సైదాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఆటస్థలాలు ఆటలకు అనువుగాని చోట నిర్మించి అప్పటి అధికారులు, ప్రజా ప్రతినిధులు బిల్లులు తీసుకొని చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలా గ్రామాల్లో స్కూల్ గ్రౌండ్‌లకు బోర్డులు పెట్టారు. ఆరెపల్లిగ్రామంలో చెరువు శిఖం భూమిలో ఆటస్థలం బోర్డు పెట్టారు. వర్షంపడ్డ ప్రతీసారీ చెరువు నిండి ఆటస్థలం మునిగిపోతోంది. అది తేలాలంటే వేసవి కాలం రావాలి. ఇక జాగీర్‌పల్లి గ్రామ ఆటస్థలం గుట్టపై చదును చేసి బోర్డు పెట్టారు. అదికేవలం ధాన్యం ఆరబోసుకోవడానికి ఉపయో గపడుతోంది తప్పితే ఆటలకు అనువుగా లేదు. ఇక సైదాపూర్ ఆటస్థలం అని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రధాన గేటుపై బోర్డు పెట్టారు. ఆ కాలేజీ గ్రౌండ్‌లో పెద్దపెద్ద బండ రాళ్లు ఉండి ఆటలకు అనువుగా లేదు. రాంచంద్రాపూర్‌లో రోడ్డు పక్కన ప్రభుత్వస్థలంలో ఆటస్థలం బోర్డు పెట్టారు. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఆటలకు ఉపయోగపడే చోట ఆటస్థలాలు ఏర్పాటు చేసి గ్రామీణ యువతను ప్రోత్సహించా లని యువకులు, ప్రజలు కోరుతున్నారు.

పూర్తిస్థాయిలో వెలగని విద్యుత్ దీపాలు

హుజూరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ అలంకార ప్రాయంగా మారింది. ప్రస్తుతం విద్యుత్‌లైట్లు అక్కడకక్కడ వెలగక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆరు నెలలుగా హుజూరాబాద్, హనుమకొండ, కరీంనగర్, సైదాపూర్, జమ్మికుంట రోడ్‌లలో విద్యుత్ దీపాలు వెలుగకా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదంతా తెలిసినా మున్సిపల్ అధికారులు పట్టించు కోవడం లేదనే విమర్శలు న్నాయి. విద్యుత్ బల్బులు పాడైపోయినా వాటిస్థానంలో కొత్త విద్యుత్ దీపాలు పెట్టకపోవడంతో అక్కడక్కడ చీకటిగా మారింది. అలాగే ఒక పక్క లైట్లు వెలిగితే మరో పక్క వెలగడం లేదు. మున్సిపాలిటీలో నిధుల కొరత వలనే కొత్త లైట్లు కొనుగోలు చేయడం లేదనే విమర్శలున్నాయి. అలాగే పట్టణంలోని పలుకాలనీల్లో విద్యుత్‌దీపాలు వెలుగక పోవడంతో ఇబ్బందులు పడుతు న్నామని కాలనీవాసులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు స్పందించి వెలగని చోట కొత్త లైట్లు అమర్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



హుజూరాబాద్‌లోని జమ్మికుంట రోడ్‌లో ఓ వైపు వెలుగుతూ మరోవైపు వెలగని లైట్లు